క్లుప్తంగా

నేడు ఆలయ వార్షికోత్సవం

ఆమదాలవలస రూరల్: మండలంలోని కట్యాచార్యులపేట గ్రామంలో గల షిర్డీ సాయి ఆలయ 16వ వార్షికోత్సవం గురువారం నిర్వహించనున్నారు. ఈ మేరకు సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు బుధవారం తెలిపారు. ఉదయం పాలాభిషేకం నిర్వహించి విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

తాగునీటి కుళాయిల ప్రారంభం



కుళాయిలను ప్రారంభిస్తున్న సర్పంచ్ బాబూరావు

సారవకోట: మండలంలోని చిన్నగుజ్జువాడ గ్రామంలో జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. వీటిని సర్పంచ్ కొండాల బాబూరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్థల పరిశీలన



స్థల పరిశీలన చేస్తున్న అధికారులు, నాయకులు

బూర్జ: మండలంలోని పెద్దపేట గ్రామ పంచాయతీ పరిధిలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు ఏపీఎస్ఐడీసీ డీఈ ఎం.కామరాజు ఆధ్వర్యంలో బుధవారం స్థల పరిశీలన చేశారు. స్పీకర్ తమ్మినేని సీతారాం కృషి మేరకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరైందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు తెలిపారు. నీలాపురం గ్రామానికి ఆనుకుని ఉన్న నాగావళి నది వద్ద స్థల పరిశీలన చేపట్టారు. లిఫ్ట్ ఇరిగేషన్ ఏఈ బి.అనీల్, టీఏ బి.శ్రీనివాస్, వైస్ సర్పంచ్ డి.వి.నాయుడు, గృహసారథి జి.రాము, ఎఫ్ఏ యు.యోగి, వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

నీలమణిదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు



అమ్మవారి ఆయలంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

పాతపట్నం: పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారికి సహస్రనామార్చనలు, నీరాజన మంత్ర పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 48వ వార్షిక మహోత్సవాల్లో భాగంగా 5వ రోజు బుధవారం అమ్మవారిని ప్రత్యేకంగా ఆలంకరించారు. ఖడ్గ నామాలతో కుంకుమార్చనలు, మంత్ర హోమాలు నిర్వహించామని టి.వాసుదేవరావు తెలిపారు. ఆలయ సిబ్బంది సుదర్శనరావు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం



బోరును బాగు చేయిస్తున్న సర్పంచ్

నరసన్నపేట: వేసవి దృష్ట్యా మేజరు పంచాయతీ నరసన్నపేటలో మరమ్మతులకు గురైన బోర్లు వెంటనే బాగుచేస్తున్నామని సర్పంచ్ బూరల్లి శంకర్ బుధవారం తెలిపారు. నక్కవీధిలో బోరు మరమ్మతులకు గురైనట్లు ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు. పట్టణంలో బోర్లు మరమ్మతులకు గురైతే వెంటనే పంచాయతీకి సమాచారం ఇవ్వాలని, 24 గంటల్లో బాగుచేస్తామని తెలిపారు.

ద్విచక్ర వాహనాల వేలం

పాతపట్నం: పాతపట్నం మండలం ప్రహరాజ పాలెం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన వేలం పాటలో రెండు ద్విచక్ర వాహనాలను కైవసం చేసుకున్నారని ఎస్ఈబీ సీఐ వై.లక్ష్మనాయుడు తెలిపారు. జీఎస్టీతో కలిపి రూ.21,240లకు వేలం పాటలో దక్కించుకున్నారన్నారు. ఎస్ఐ దస్తగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా



సదగాన మీనాక్షి (955) | గుడ్ల కుసులేశ్వరి (982) | అగుతముడి పూజిత (972) | ఎస్ శాంతి (986) | కె.లహరి (984)

పాతపట్నం: మండలంలోని ప్రహరాజపాలెంలోని డాక్టర్ వీ.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకులంలో ఇంటర్ రెండో సంవత్సరంలో 71 మందికి 61 మంది, మొదటి సంవత్సరంలో 71 మందికి 47 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వి.అర్చన బుధవారం తెలిపారు. రెండో సంవత్సరం ఎంపీసీలో ఎం.శిరీషకు 1000కి 959, బైపీసీలో ఐ.భార్గవి 1000కి 939 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో కె.హేమలత, పి.సునీత 470కి 421 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం ఎంపీసీలో కొరుకొండ లక్ష్మి 1000కి 948, అమర ఢిల్లేశ్వరి 1000కి 943 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ కె.సుజాత తెలిపారు.

●హిరమండలం: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ద్వితీయ సంవత్సరంలో 29 మందికి 23 మంది, ప్రథమ సంవత్సరంలో 29 మందికి 13 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఎం.గాయత్రీ 1000కి 944 మార్కులు, ప్రథమ సంవత్సర బైపీసీలో ఈ.శిరీష 440కి 380మార్కులు సాధించినట్లు ప్రత్యేకాధికారి ఎస్.కృష్ణవేణి తెలిపారు.

●సారవకోట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదివిన సదగాన మీనాక్షి 1000కి 955 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో బి.మోహిని 906, ధర్మాన దుర్గ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 418 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్ తెలిపారు. కేజీబీవీలో 12 మందికి నలుగురు ఉత్తీర్ణులైనట్లు ఎస్ఓ శిరీష తెలిపారు.

●హిరమండలం: మండలంలోని శ్రీరామ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికలు సత్తాచాటారు. ద్వితీయ సంవత్సరంలో 70 శాతం, ప్రథమ సంవత్సరంలో 62 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ ఎంపీసీలో గుడ్ల కుశిలేశ్వరి 982 మార్కులతో కళాశాలలో ప్రథమ స్థానంలో, అగుతముడి పూజిత 972 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. బైపీసీ గ్రూపులో ఎం.సాయి వర్షిణి 935 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో కెదీపిక 404 మార్కులు సాధించింది. బైపీసీలో జి.జాష్మిత 383 మార్కులు సాధించారు. కళాశాల కరస్పాండెంట్ ఆర్.గోపి, ప్రిన్సిపాల్ యుగంధర్ విద్యార్థులను అభినందించారు. కార్మెల్ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎస్.శాంతి ఎంపీసీలో 986, కె.లహరి 984 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు.

●మెళియాపుట్టి: మండలంలోని చాపర ఎస్‌కేకే జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ ఎంపీసీలో జలమాన శిరీష 969 మార్కులు, బైపీసీలో ఇప్పిలి ప్రీతి 968 మార్కులు సాధించారు. ఫస్ట్‌ఇయర్ ఎంపీసీలో ఇప్పిలి తనుశ్రీ 453 అత్యధిక మార్కుతో సత్తాచాటింది. ప్రభుత్వ కళాశాలకు చెందిన మధు మజ్జి ఎంపీసీలో 965 అత్యధిక మార్కులు సాధించారు.

●కొత్తూరు: కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇంటర్మీడియెట్ రెండో సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. 141 మందికి 90 మంది ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో 27 మందికి 27 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ బండారి రవికుమార్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి మంతిన పవిత్ర 964 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. పాడి స్మృతిమయి ద్వితీయ బైపీసీలో 962 మార్కులతో సత్తాచాటింది.

●నరసన్నపేట: ఇంటర్ ఫలితాల్లో నరసన్నపేటకు చెందిన విద్యార్థులు సత్తాచాటారు. జ్ఞానజ్యోతి, సంపత్‌సాయి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, తామరాపల్లి రెసిడెన్సియల్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. జ్ఞానజ్యోతికి చెందిన తంగుడు లిఖిత, గుండ మౌనిక, యాగాటి సోమేశ్వరరావులు ఎంపీసీలో 988 మార్కులు పొందారు. బైపీసీలో గేదెల భానుప్రియ 970 మార్కులు పొందారు. సంపత్‌సాయి కళాశాలకు చెందిన టి.సృజన ఎంపీసీలో 987, బి.కాత్యాయిని 985 మార్కులు సాధించారు. తామరాపల్లి రెసిడెన్సియల్ కళాశాలకు చెందిన చల్ల ఝాన్సీ ఎంపీసీలో 975 మార్కులు, బైపీసీలో పిన్నింటి దీక్షిత 973 మార్కులు పొందారు. నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విష్ణు అమృత బైపీసీలో 942 మార్కులు సాధించింది. ప్రథమ సంవత్సరంలోనూ ఉత్తమ మార్కులు పొందారు.

●జలుమూరు: ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. బైపీసీలో యు.సాయమ్మ 967 మార్కులు సాధించి ప్రథమ, బాణ్న స్వర్ణ 964 సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి పోలాకి ఢిల్లేశ్వరరావు 951 మార్కులు సాధించాడు. హెచ్ఈసీలో కనుసు శిరీష 875 మార్కులు సాధించింది. ఎంపీసీలో వాసవి 825 మార్కులు సాధించింది. మోడల్ స్కూల్ విద్యార్థిని రఘుపాత్రుని నవ్య బైపీసీలో 953 మార్కులతో సత్తా చాటింది.

●సరుబుజ్జిలి: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రావిల్లి భూషణరావు తెలిపారు. ద్వితీయ ఎంపీసీ నుంచి పైల సమీర 952 మార్కులు, బైపీసీ నుండి గొండు శ్రావణి 940 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ నుంచి బొడ్డేపల్లి సాయిరాజ్ 430 మార్కులు సాధించారు.

●పొందూరు: కేజీబీవీ, మోడల్ స్కూల్, సిస్టం జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. లోలుగు కేజీబీవీలో మొదటి ఏడాదిలో 69.29 శాతం ఫలితాలు వచ్చాయి. కూన అనూరాధ, కోట దివ్య, బి.ప్రియాంక బైపీసీలో 440 లకు 361 మార్కులు సాధించారు. ద్వితీయ ఏడాదిలో 88 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో వి.అశ్వనీ (ఎంపీసీ)-956, వై.భారతి (ఎంపీసీ)-945 మార్కులు సాధించారు. మోడల్ స్కూల్ నుంచి ఫస్టియర్‌లో 63 మందికి 41 మంది ఉత్తీర్ణులు కాగా.. ఎం.ప్రముదుల (బైపీసీ)-406, కె.మాధవి (ఎంపీసీ)-443 మార్కులు సాధించారు. ద్వితీయ ఏడాది నుంచి 59 మందికి 39 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎల్.లీలావతి (ఎంపీసీ) 826 మార్కులు సాధించింది. మొదటి ఏడాది చదువుతున్న వి.ఝాన్సీ (హెచ్ఈసీ)-470, ఎ.కావ్య (ఎంపీసీ)-446, రెండో ఏడాది కూన ధనలక్ష్మి(బైపీసీ)-958, ఎం.హేమలత(బైపీసీ)-954 మార్కులు సాధించారు.

●ఆమదాలవలస: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం బైపీసీ విద్యార్థిని బిర్లంగి జ్యోతిక 1000 మార్కులకు 965, రౌతు పూజిత 950 మార్కులు సాధించారు. ఒకేషనల్ గ్రూపులో ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగం నుంచి కె.రజిత 1000 మార్కులకు 985 మార్కులు, కె.సైలజ 926 మార్కులు పొందారు. ప్రథమ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూలో బి.కృష్ణశ్రీ 500 మార్కులకు 464మార్కులు, ఎస్.పల్లవి 460, పి.భవాని 457 మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్ శ్యామ్‌సుందర్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

●ఆమదాలవలస: స్థానిక టీఎస్ఆర్ జూనియర్ కళాశాలకు చెందని విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో విజయదుందుబి మోగించారు. ఎంపీసీ ఇంగ్లీష్ మీడియంలో నయుణిపాత్రుని సుస్మిత 1000 మార్కులకు 984 మార్కులతో సాధించి సత్తాచాటింది. ఎంపీసీలో నారా గాయత్రి (982), కుసుమాంజలి 978 మార్కులు సాధించారు. బైపీసీలో ఎన్ని కావ్య 987 మార్కులు సాధించింది.



ఇప్పిలి ప్రీతి (968) | ఇప్పిలి తనుశ్రీ (453) | మంతిన పవిత్ర (964) | పాడి స్మృతిమయి (962) | తంగుడు లిఖిత (988)

గుండ మౌనిక (988) | టి.సృజన (987) | చల్ల ఝాన్సీ (975) | యు.సాయమ్మ (967) | బాణ్న స్వర్ణ (964)

పోలాకి ఢిల్లేశ్వరరావు (951) | రఘుపాత్రుని నవ్య (953) | పైల సమీర (952) | కూన ధనలక్ష్మి (958) | ఎం.హేమలత (954)

వి.ఝాన్సీ (470) | ఎ.కావ్య (446) | వి.అశ్విని (956) | బి. జ్యోతిక (965) | కె. రజిత (985)

రౌతు పూజిత (950) | బి.కృష్ణశ్రీ (464) | నాయుణిపాత్రుని సుస్మిత (984) | నారా గాయత్రి (982) | ఎన్ని కావ్య (987)

కుసుమాంజలి (978) | డి.పూజిత (973) | కె.లహరి (981) | రవ్వల మౌళి (955) | జలమాన శిరీష (969)

●బూర్జ: మండలంలోని డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ గురుకులం (కొల్లివలస) లో 71 మందికి 64 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ ఎంపీసీలో ఎర్రవు క్రాంతి భూషన్ 939, బైపీసీలో రవ్వల మౌళి 955 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 65 మందికి 39 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీలో అరసాడ కరుణ సాగర్ 456, బైపీసీలో దండాసి కార్తీక్ 402 మార్కులు సాధించారు. ఓ.వి.పేట ఏపీ మోడల్ స్కూల్‌లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 87 మందికి 80 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీలో డి.పూజిత 973 మార్కులు, బైపీసీలో కె.లహరి 981, ఎంఈసీలో జి.రష్మిత 754, సీఈసీలో ఎ.రాజేశ్వరి 915 మార్కులు సాధింయారు. కొల్లివలస కేజీబీవీలో ప్రథమ ఇంటర్‌లో 31 మందికి 20 మంది ఉత్తీర్ణులయ్యారు. బైపీసీలో గొండేల షమీర 370 మార్కులు సాధించిది. బూర్జ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 158 మందికి 92 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరంలో 120 మందికి 96 మంది ఉత్తీర్ణత పొందారు.

సంకిలికొండ సర్వే పూర్తి

● 27 మంది గిరిజన రైతులకు ప్రయోజనం



సర్వే వివరాలు వివరిస్తున్న సర్వేయర్ విజయ్

కొత్తూరు: మండలంలోని నీలకంఠాపురం పంచాయతీ పరిధి సంకిలికొండను ఐటీడీఏ సర్వేయర్ అధికారులు బుధవారం నాటికి సర్వేపూర్తి చేశారు. తరాలుగా సాగు చేస్తున్న కొండ పోరంబోకు భూములకు అధికారులు పట్టాలు మంజూరు చేయడం లేదని ఎమ్మెల్యే రెడ్డి శాంతి దృష్టికి నీలకంఠాపురం గ్రామానికి చెందిన మఠం పూర్ణ ఆధ్వర్యంలో రైతులు ఫిర్యాదు చేశారు. రైతులు సాగు చేస్తున్న భూములను సర్వే చేయించి, అర్హులైనవారికి పట్టాలు మంజూరు చేయాలని రెవెన్యూ, ఐటీడీఏ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ మేరకు ఐటీడీఏకు చెందిన సర్వేయర్ విజయ్ బృందం సంకిలి కొండను గత వారం రోజుల నుంచి సర్వే చేశారు. 27 మంది ఎస్టీ, ఎస్సీ రైతులు 54 ఎకరాల్లో సాగు చేస్తున్నట్లు గుర్తించారు. ఆటవీ భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాలు మంజూరు చేయాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ మేరకు ఎమ్మెల్యే చొరవ చూపడంతో దశబ్దాల కాలం నుంచి పట్టాల కోసం ఎదురు చూస్తున్న రైతులకు న్యాయం జరగడంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే రెడ్డి శాంతికి కృతజ్ఞతలు తెలిపారు.

రూ.70 కోట్ల బకాయిలు చెల్లించేందుకు చర్యలు



మాట్లాడుతున్న ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

పొందూరు: రాష్ట్రంలో 2015 నుంచి చేనేత సొసైటీల్లో కార్మికులకు రావాల్సిన నాలుగు పథకాలకు చెందిన సుమారు రూ.70 కోట్ల బకాయిలు చెల్లింపునకు చర్యలు తీసుకుంటున్నామని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిరావు చెప్పారు. మండల కేంద్రంలోని సాయిబాబా చేనేత సహకార సంఘాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఆప్కో ద్వారా ఈ ఏడాది రూ.230 కోట్ల వ్యాపారం లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. చేనేత కార్మికులకు 365 రోజులు పని కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. చేనేత సొసైటీల్లో సభ్యత్వం ఉండి మరణించిన చేనేత కార్మిక సభ్యులకు అందిస్తున్న రూ. 12,500 మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరం నుంచి రూ.25 వేలకు పెంచుతోందని చెప్పారు. ప్రస్తుతం 2018 నుంచి మరణించిన 290 మంది చేనేత కార్మికులకు రూ. 12, 500 చొప్పున చెక్కులను అందించామని చెప్పారు. ఆయనతో పాటు ఆప్కో డైరెక్టర్ ఏ.సుబ్బారావు, అల్లూరి జిల్లా చేనేత సంఘం అధ్యక్షులు గెద్దం నర్సింగరావు, సూరిబాబు, సాయిబాబా చేనేత సొసైటీ అధ్యక్షులు వి.శ్రీనివాసరావు ఉన్నారు.

రూ.5 లక్షల బీమా అందజేత



రూ.5 లక్షల చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: మండలంలోని పాశిగంగుపేట గ్రామానికి చెందిన సబ్బవరపు వరహాలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఆ గ్రామానికి వెళ్లి మృతిరాలి కోడలు బుజ్జికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి రూ.5 లక్షల ప్రమాద బీమా బుధవారం అందజేశారు. వైస్ ఎంపీపీ గంగుశోభరాణి, సర్పంచ్ గేదెల వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు గేదెల సూర్యం, వై.సూర్యం, బాడాన వెంకటరావు, బోను గిరి, పాపారావు, సీతారం తదితరులు ఉన్నారు.

బోరు పనులు ప్రారంభం

మెళియాపుట్టి: మండలంలోని బాణాపురం గ్రామ పంచాయతీలోని పదనాపురంలో బోరుఏర్పాటుతో తాగునీటి సమస్యలు తీరాయని వైస్ ఎంపీపీ ఆదినాయుడు, సర్పంచ్ చంద్రరావు అన్నారు. రూ.16 లక్షల నిధులతో జల్‌జీవన్ మిషన్‌ద్వారా గ్రామంలో ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి బుధవారం గ్రామంలో బోరు తవ్వారు. మారుమూల గ్రామాల్లో సైతం వేసవిలో తాగునీటి ఇబ్బంది లేకుండా ఉండాలనేదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న కృష్ణదాస్ ధర్మాన కృష్ణదాస్

● నరసన్నపేట నియోజకవర్గానికి 1,275 ఇళ్లు మంజూరుకు ప్రతిపాదనలు
● ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: ప్రజాప్రతినిధులు.. అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంతో ఎంపీపీ వాన గోపి అధ్యక్షతన బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాల్లో 1275 ఇళ్ల కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. మండల వ్యవసాయశాఖ అధికారి కె.సురేష్ మాట్లాడుతూ రానున్న ఖరీఫ్‌లో రైతులు కావాల్సిన వరి విత్తనాలు (అన్ని రకాలు కలిపి) 1006 క్వింటాళ్లకు ప్రతిపాదనలు పంపించామన్నారు. వంశధార కాలవలను బాగు చేయాలని నగిరికటకం ఎంపీటీసీ బగ్గు రామకృష్ణ కోరారు. సంబంధిత శాఖకు సంబంధించిన మూడు డివిజన్‌ల అధికారులు హాజరుకాకపోవడంతో.. దీనిపై ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కలుగజేసుకుని సమావేశాలకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధి పనులకు సంబంధించి చెరువు పనులు చేసే సమయంలో గట్లు పటిష్టం పేరుతో చెరువు లోపలి భాగం మరింత ఆక్రమణకు గురువుతుందని ఎంపీటీసీ బగ్గు రామకృష్ణ, పాగోడు సర్పంచ్ దామ మన్మథరావు అడిగారు. దీనిపై ఈసీ పట్ట సోమేశ్వరరావు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు హద్దులు గుర్తిస్తే వాటి ప్రకారం పనులు చేస్తామన్నారు. కరకవలసలో ఉపాధి పనుల కోసం వేతనదారుల వద్ద రూ.100 వసూలు చేసి చెరువులో నీటిని తోడిస్తున్నారని ఎంపీటీసీ కె.హరిప్రసాద్ సభ దృష్టికి తెచ్చారు. దీనిపై ఎంపీపీ గోపి స్పందించి అక్రమ వసూలుకు ఎవరు పాల్పడినా చర్యలు తీసుకుంటామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా మొదటి విడతలో జలుమూరు, సారవకోట మండలాల్లో 66 గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని ఏఈ చైతన్య వివరించారు. పాలకొండ, శ్రీముఖలింగాన్ని కలుపుతూ కొమనాపల్లి నుంచి టెక్కలి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సభ్యులు కోరారు.

అధికారులకు మెమోలు జారీ చేయాలి..

సర్వసభ్య సమావేశాలకు హాజరుకాని వంశధార, మత్స్య, అడవులు, ప్రొహిబిషన్, ఎక్సైజ్, బీసీ, సాంఘిక సంక్షేమశాఖ అధికారులకు మోమెలు ఇవ్వాలని అధికారులను ఎమ్మెల్యే కృష్ణదాస్ ఆదేశించారు. వైస్ ఎంపీపీలు తంగి మురళీకృష్ణ, డోల నాగరత్నం, ఇన్‌చార్జి ఎంపీడీఓ దామోదరరావు, మండల సలహాదారు పైడి విఠలరావు, తహసీల్దార్ బి.సత్యం పాల్గొన్నారు.

మరింత బాధ్యతతో పనిచేయాలి

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు చేసే సేవ ఎంతో ఉన్నతమైనది, దీనిని మరింత బాధ్యతతో చేయాలని కార్యకర్తలు, సిబ్బందికి ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సూచించారు. సుబ్రహ్మణ్యపురం అంగన్‌వాడీ ఆయాగా నియమితులైన చల్ల స్వాతికి నియామక పత్రం అందజేశారు.

సీఎం జగన్ వెంటే జనం



పాతపట్నం: తీమరలో వృద్ధురాలికి సంక్షేమ లబ్ధి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: దండేంవలసలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సరుబుజ్జిలి: తురకపేటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హిరమండలం: హిరమండలంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నరసన్నపేట: మారుతీనగర్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశ్వీరదించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గృహసారథులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా అని సర్వే చేశారు. ఇంటి యజమానుల అనుమతితో జగనన్న స్టిక్కర్లను గోడలకు అతికించారు.

– సాక్షి నెట్‌వర్క్

2, 3 తేదీల్లో నిరాహార దీక్ష



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆదివాసీ నాయకులు

పాతపట్నం: బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానాన్ని నిరసిస్తూ మే 2, 3 తేదీల్లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టనున్న 48 గంటల నిరవధిక నిరాహార దీక్షను జయప్రదం చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి పిలుపునిచ్చారు. పాతపట్నం రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఆదివాసీ భవనంలో ఈ దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 40 లక్షల బోయ, వాల్మీకులు, నకిలీ బోంతు ఒడియాలను ఎస్టీలుగా గుర్తించడం వల్ల ఉద్యోగం, ఉపాధి అవకాశాలను కోల్పోయి, సంస్కృతి, సంప్రదాయాలు దెబ్బతింటాయన్నారు. బైదలాపురం సింహాచలం, అజారి రామారావు, మల్లిపురం శ్రీను, దాసుపురం రామారావు, ప్రసాదరావు, సుందరాడ తవిటినాయుడు, గిరిజనులు పాల్గొన్నారు.